



www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

సంపుటి : 08 సంచిక : 116 వైఎస్ఆర్/కడప ఆదివారం 14 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి

Vol : 08 Issue : 116 YSR/KADAPA Sunday, 14 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00


### తరణం శుభమస్తు

**ఆదివారం** జనవరి 14,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువుపుష్యమి మాసం - శుక్లపక్షం తిథి:తదియ మ12.18 వరకువారం:ఆదివారం (స్థిరవాసరే)నక్షత్రం:ధనిష్ఠ మ2.51 వరకు యోగం:సిద్ధి ఉ10.48కరణం:గరజి మ12.18 వరకు తదుపరి వణిజ రా11.08 వరకువర్జ్యం:రా9.33 - 11.02 దుర్ముహూర్తము:సా4.11 - 4.55 అమృతకాలం: ఉ6.36వరకు మరల తె6.29నుండి రాహుకాలం:సా4.30 - 6.00యమగండ/కేతుకాలం:ఉ12.00 - 1.30

మీఅందరికీ భోగిపండుగ శుభాకాంక్షలు

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి




# ఆధ్యాత్మిక భావోద్వేగ జడిలో.

## . కొత్త అనుభూతి పొందుతున్నా
## 140 కోట్ల ప్రజల ప్రతినిధిగా అయోధ్యకు వెళతా11 రోజుల ప్రత్యేక అనుష్ఠానం ప్రారంభించిన ప్రధాని



దిల్లీ, అయోధ్య, భోపాల్: జనవరి 13 (తరణం బ్యూరో) "అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ఠకు ఇంకా 11 రోజులే మిగిలి ఉంది.దీనిని దృష్టిలో పెట్టుకొని మన పురాణ గ్రంథాల్లో పేర్కొన్న సూచనల మేరకు నేటి (శుక్రవారం) నుంచి 11 రోజుల ప్రత్యేక అనుష్ఠానం మొదలుపెడుతున్నా. ఆలయ ప్రారంభోత్సవానికి 140 కోట్ల దేశ ప్రజల తరఫున హాజరుకావటం నా అదృష్టం. మీ ప్రతినిధిగా ఆ భగవంతుడు నన్ను ఎంపిక చేశాడు. ప్రస్తుతం నేను ఎంతో భావోద్వేగంతో ఉన్నా. ఈ భావాల లోతును చెప్పడానికి మాటలు రావడం లేదు. జీవితంలో తొలిసారి ఇలాంటి భావాలు మనసులో మెదులుతున్నాయి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనలోని భావ వెల్లువను ఆవిష్కరించారు. అనుష్ఠానంలో భాగంగా పాటించే యమ నియమాల మేరకు సూర్యోదయానికి ముందే నిద్ర లేవటం, యోగా.. ధ్యానం చేయటం, సాత్విక ఆహారం తీసుకోవడం వంటివి ఆచరిస్తారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠకు ఇంకా కొన్నిరోజులే మిగిలి ఉన్నందున శుక్రవారం ప్రధాని మోదీ ప్రత్యేక ఆడియో సందేశం విడుదల చేశారు. దీనిని తన అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో పోస్టు చేశారు. కొన్ని తరాల కల నిజమవుతున్న మహోన్నత ఘట్టాన్ని కనులారా వీక్షించే అవకాశం కలగడం తన అదృష్టమన్నారు. శుక్రవారం మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని శ్రీరాముడు ఎక్కువకాలం గడిపిన నాసిక్‌లోని పంచవటి ధామం నుంచే తాను అనుష్ఠాన ఆచారాలు ప్రారంభిస్తానన్నారు. "ఈరోజు (జనవరి 12) ఛత్రపతి శివాజీ మాతృమూర్తి జిజియాబాయి జయంతి. ఆమెను తలుచుకున్నప్పుడు నాకు నా తల్లి గుర్తుకువస్తుంది. ఆమె తన చరమాంకం వరకూ రాముడి సేవలోనే తరించింది" అని మోదీ ఉద్వేగానికి గురయ్యారు.ఉజ్జయిని నుంచి 5 లక్షల లడ్డూలుఅయోధ్య రామ మందిరానికి ఉజ్జయిని మహా కాలేశ్వర్ మందిరం నుంచి 5 లక్షల లడ్డూలను కానుకగా పంపుతున్నట్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తెలిపారు. వివేకానందుడి జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం భోపాల్‌లోని పాఠశాలలో సీఎం, మంత్రులు సూర్య నమస్కారాలు, యోగా చేశారు.అయోధ్యలో ప్రతిష్ఠించనున్న కోదండరామయ్యకు తమిళనాడు నుంచి 2.5 కిలోల విల్లంబులు కానుకగా అందనున్నాయి. వీటి తయారీలో 600 నుంచి 700 గ్రాముల 23 క్యారట్ బంగారు వాడారు. రెండు శతాబ్దాలుగా ఈ వృత్తిలో ఉన్న చెన్నై కళాకారుల కుటుంబాలు రూపొందించిన ఈ విల్లంబులను వాల్మీకి రామాయణంలో చేసిన వర్ణన ప్రకారం తయారుచేశారు. అయోధ్యకు చెందిన అమావా రామమందిరానికి చేరుకొన్న వీటిని ప్రాణప్రతిష్ఠ వేడుక వేళ ట్రస్టుకు అందజేస్తారు.

# రాష్ట్రపతికి 'అయోధ్య' ఆహ్వానం



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూకు ఆహ్వాన పత్రం అందిస్తున్న ఆలోక్‌కుమార్. చిత్రంలో రామ్‌లాల్, నృపేంద్ర మిశ్ర

దిల్లీ: జనవరి 13 (తరణం బ్యూరో)అయోధ్యలో జనవరి 22న జరగనున్న ప్రాణప్రతిష్ఠ వేడుకకు రావాల్సిందిగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును రామమందిర ట్రస్టు ప్రతినిధులు శుక్రవారం లాంఛనంగా ఆహ్వానించారు.ఈ మేరకు రాష్ట్రపతిని కలిసిన ప్రతినిధి బృందంలో వీహెచ్‌పీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆలోక్‌కుమార్, ఆరెస్సెస్ నేత రామ్‌లాల్, రామాలయ నిర్మాణ కమిటీ ఛైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్ర ఉన్నారు. ఈ విషయాన్ని 'ఎక్స్' ద్వారా వెల్లడించిన వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్.. రాష్ట్రపతి ఆహ్వాన పత్రికను అందుకొంటున్న ఫొటోను కూడా షేర్ చేశారు. ఈ సందర్భంగా ఎంతో సంతోషం వ్యక్తం చేసిన ద్రౌపదీ ముర్మ అయోధ్యను సందర్శించే విషయమై త్వరలో నిర్ణయం తీసుకుంటానని తెలిపినట్లు బన్సల్ పేర్కొన్నారు

# జగనన్న పాలన.. పల్లెకు పండగొచ్చింది



అమరావతి: జనవరి 13 (తరణం బ్యూరో)సంక్రాంతి అంటేనే పల్లెకు ప్రత్యేక కళ వస్తుంది. పచ్చని పంట పొలాలు, ఇంటికి చేరిన ధాన్యం రాశులతో రైతన్నలు సంతోషంగా ఉండే సమయంలో ఈ పండుగ వస్తుంది.నాడు కరువు కాటకాలు, కరెంట్ కోతల మధ్య కష్టాలు, అప్పులతో తల్లడిల్లిన కుటుంబాల్లో సంక్రాంతి సంబురాలు అంతగా కనిపించేవి కావు. కానీ, జగనన్న పాలనలో ఊరు మారింది.. సంక్రాంతితో సంబంధం లేకుండా పల్లెకు పండగొచ్చింది. అది ఎలా ఉందంటే..వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంవిత్తనం నుంచి పంట విక్రయం వరకు రైతన్నలకు అన్ని సేవలు గడప వద్దనే అందించే వన్ స్టాప్ సెంటర్లుగా 10,778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు.గ్రామ సచివాలయంగ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తూ గడప వద్దకే 540కి పైగా ప్రభుత్వ సేవలు అందించేలా 15,004 గ్రామ/వార్డు సచివాలయాలు ఏర్పాటు, 1,35,819 మంది శాశ్వత ఉద్యోగులు, 2.60 లక్షల మంది వాలంటీర్ల ద్వారా సేవలు అందిస్తున్నారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్2,500 మంది జనాభాకు ఒకటి చొప్పున రాష్ట్రంలో మొత్తం 10,132 విలేజ్ హెల్త్ క్లీనిక్లు, ఉచిత వైద్యసేవలు, 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు అందుబాటులో.. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో సేవలు అందిస్తున్నారు.మనబడి "నాడు-నేడు"కార్పొరేట్ స్కూళ్లే ప్రభుత్వ బడులతో పోటీ పడేలా ఇంగ్లీషు మీడియం, డిజిటల్ బోధనతో మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతూ రూ.17,805 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలోని 56,703 విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఆధునికీకరణ మూడు దశల్లో.. 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్లు.. బై లింగువల్ టెక్ట్స్ బుక్స్ బైజూస్ కంటెంట్.. జగనన్న గోరుముద్ద. విద్యా కానుక అమలు చేస్తున్నారువైఎస్సార్ డిజిటల్ లైబ్రరీవర్క్ ఫ్రమ్ హోం కాన్సెప్టును బలోపేతం చేసే దిశగా, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకు 12,979 పంచాయతీల్లో కడుతున్న వైఎస్సార్ విలేజ్ డిజిటల్ లైబ్రరీలు, అన్లిమిటెడ్ బ్యాండ్ విడ్త్‌తో అందుబాటులోకి తీసుకువచ్చారు.అంగన్వాడీ కేంద్రంపిల్లలు, గర్భిణీలు, బాలింతల పోషణ, బంగారు భవిష్యత్తుకు రక్షణ కల్పిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 55,607 అంగన్ వాడీ కేంద్రాలు.. నాడు-నేడు ద్వారా అంగన్వాడీలో మంచి వసతులు, మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా వేగంగా అడుగులు.. సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ ద్వారా బలవర్ధక ఆహారం అందిస్తున్నారు.వలంటీర్ల సేవలుదరఖాస్తు చేసుకోవడం నుండి లబ్ది పొందే వరకు లబ్దిదారుల చేయి పట్టుకొని నడిపిస్తూ వారి గడప వద్దనే సేవలు అందిస్తున్న 2.60 లక్షల మంది వలంటీర్లను ఏర్పాటు చేశారు




# తెదేపా అధినేత చంద్రబాబును కలిసిన వైఎస్ షర్మిల



హైదరాబాద్: జనవరి 13 (తరణం బ్యూరో)తెదేపా అధినేత చంద్రబాబును ఏపీ సీఎం జగన్ సోదరి, కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించారుఅనంతరం మీడియాతో షర్మిల మాట్లాడారు."ఈ సమావేశానికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదు. నా కుమారుడు రాజారెడ్డి పెళ్లికి చంద్రబాబును పిలిచేందుకు మాత్రమే వచ్చా. వేడుకకు హాజరై ఆశీర్వదిస్తానని చెప్పారు. మా కుటుంబంలో వివాహాలకు చంద్రబాబును వైఎస్ఆర్ పిలిచారు. క్రిస్మస్ సందర్భంగా లోకేశ్‌కు స్వీట్లు పంపాను. ప్రతి విషయాన్ని రాజకీయాలతో ముడిపెట్టవద్దు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు కూడా స్వీట్లు పంపాం. రాజకీయం అనేది మా జీవితం కాదు.. అది మా వృత్తి. ప్రజా పోరాటంలో భాగంగా విమర్శలు చేసుకుంటాం. రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు ఉండకూడదు. స్నేహపూర్వక వాతావరణం ఉండాలి. నాకు ఏ బాధ్యతలు ఇవ్వాలనేది కాంగ్రెస్ పార్టీ ఇష్టం. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని వైఎస్ఆర్ కోరుకునేవారు. రాహుల్ ప్రధాని అయితేనే మతకలహాలు తగ్గుతాయి" అని చెప్పారు.

# జనవరి 27, 28 ఆధ్యాత్మిక సమావేశాలు

### - నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుహాన్

ఒంటిమిట్ట జనవరి 13 తరణం విలేఖరి జనవరి 27, 28వ తేదీలలో ధార్మిక సమావేశాలు ఘనంగా నిర్వహించడం జరుగుతున్నదని నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుహాన్ అన్నారు. ఆయన శనివారం ఒంటిమిట్ట మండలం మలకాటుపల్లి క్రాస్ వద్ద ఉన్న నూరుల్లా ఇస్లాం ట్రస్టులో పేదలకు పెన్షన్ల పంపిణీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ధనము అందరి దగ్గర ఉన్నదని, దానిని పేదలకు పంచే విధంగా వారికి కల్పిస్తారని అన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో మరణానంతర జీవితాలను గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాలలో రాజకీయాల గురించి గానీ, ప్రపంచాలను గురించి గానీ, ఇతర సమస్యలను గురించి గానీ చర్చించడం జరిగిందని అన్నారు. కేవలము మరణ అంతరం మనం చేసుకున్నటువంటి పాప పుణ్య కార్యాల వల్ల ఎలాంటి జీవితాలను అనుభవిస్తాము అన్నటువంటి విషయాలపై కడప జిల్లాలోని మత పెద్దలు వివరించడం జరుగుతుందన్నారు. ఈ ఆధ్యాత్మిక సమావేశాలకు ప్రతి ఒక్కరు హాజరై తమ మరణాంతరము జరిగేటువంటి జీవిత విషయాలను తెలుసుకోవలసిందిగా ఆయన కోరారు. దేవుడు అందరికీ జీవితాన్ని ఇచ్చాడు, మరణానంతర జీవితాన్ని ఏ విధంగా సార్థకథం చేసుకోవాలన్న విషయాలను వివరించడం జరుగుతుందన్నారు. అందరూ ఈ సమావేశాలకు హాజరై ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని, అల్లా దైవ కృపను పొందాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల దైవచింతలతో పాటు,



మనోధైర్యము ఏర్పడుతుంది. ఎప్పుడైతే మనోధైర్యం ఏర్పడుతుందో మనిషి ఎలాంటి విజ్ఞాతాలైన ఎదుర్కోవడానికి మానవ దేహం సహకరిస్తుందని అన్నారు. విశ్వాసంతో తమ జీవితాలను గడపాలని సూచించారు. ఇలాంటి ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనడం వల్ల సమస్త పాపాలుపటా పంచలా అవుతాయని, మంచి కార్యక్రమాలు చేయడం వల్ల మానవత్వానికి గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రతి ఒకరు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన ప్రజలను కోరారు.

# యాక్సిస్ బ్యాంకులో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### బ్రాంచ్ చీఫ్ భాస్కర్ రెడ్డి



కడప జనవరి 13 (తరణం విలేకరి) కడప నగరంలోని ప్రకాష్ నగర్ లో గల యాక్సిస్ బ్యాంకు బ్రాంచ్ నందు సంక్రాంతి సంబరాలు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా జరుపుకోవడం జరిగింది ఈ పండగ పురస్కరించుకొని బ్యాంకు తోటి ఉద్యోగులు సంక్రాంతి ముగ్గులు వేసి సిబ్బంది అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి మన దేశ సంప్రదాయాన్ని గుర్తు తెచ్చు కున్నట్టు అందరిని ఆకర్షించడం జరిగినది ఈ సందర్భంగా బ్యాంకు చీఫ్ ఎన్ వి ఎస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కస్టమర్ల సేవలు అందించడంలో మా బ్యాంకు అందరి బ్యాంకుల కన్నా ముందు వరుసలో ఉంటుందని అన్నారు కస్టమర్లకు గోల్డ్ లోన్ క్రెడిట్ కార్డులు బ్యాంకుతో అనుబంధం ఉన్న సంస్థల ఎంప్లాయిస్ కుజీరో ఎస్ బి అకౌంట్ కల్పించడం జరిగిందని ఒక ప్రకటన అన్నారు, ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, ఆపరేషన్ హెడ్ తేజస్విని, సేల్స్ మేనేజర్ ఇమ్రాన్ భాష, క్యాషియర్ భార్గవి మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వైెయస్సార్సీపి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు తో బడుగులకు భరోసా.

### డాక్టర్ అంబేద్కర్ విగ్రహనికి నివాళి.
### అన్నమయ్య జిల్లా వైయస్సార్సిపి క్రైస్తవ విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు.

మదనపల్లె జనవరి 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వైయస్సార్సీపి ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం బడుగులకు భరోసా ఇవ్వడమేనని అన్నమయ్య జిల్లా వైయస్సార్సిపి క్రైస్తవ విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు అన్నారు. శనివారం వైయస్సార్సిపి అధిష్టానం ఆదేశాలు మేరకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అయన సేవలను స్మరించు కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్ర లో తొలి సారిగా 125 అడుగుల విగ్రహన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు విగ్రహ ప్రారంభోత్సవ కార్య క్రమాన్ని విజయప్రదం చేసేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తో పాటు అన్ని వర్గాలను కలుసు కోవడం జరుగు తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తొలి సారిగా సామజిక న్యాయం చేస్తూ అదే సందేశాన్ని ఇవ్వడం జరుగు తొందని పేర్కొన్నారు. 19 న రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతులు మీదుగా జరుగుతున్న విగ్రహ ప్రారంబోత్సవానికి అందరు హాజరు కావాలని కోరారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మార్గదర్శకులు భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను గౌరవిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విగ్రహం ప్రారంబిస్తున్న సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. అన్నమయ్య జిల్లాలో క్రైస్తవ విభాగం వైయస్సార్సిపి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు కొనసాగు తున్నాయని వెల్లడించారు. అలాగె రాజంపేట పార్లమెంట్ సభ్యులు



పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి ల సహకారం తో మరింత అభివృద్ధి సాదిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా కార్యదర్శి రిచార్డ్ క్రిస్టోఫర్, అలెగ్జాండర్, జాయింట్ సెక్రెటరీ జీవరత్నం, రమేష్, అభిషేక్, దేవ మణి, దివాకర్, కృష్ణ మూర్తి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.మదనపల్లి వైయస్సార్ పార్టీ ఇన్చార్జ్ నిసార్ అహ్మద్ ను మర్యాద పూర్వకంగా జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ బోనాసి జాన్ బాబుకలిశారు. క్రిస్టియన్ మైనారిటీ సెల్ సభ్యులు రాజేష్, అలెగ్జాండర్, జీవరత్నం తదితరులతో కలసి దుశ్యాలువ, పుష్ప గుచ్చం అందించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# దిగ్విజయంగా మెగా రక్తాదాన శిభిరం



సుండుపల్లి జనవరి 13 తరణం విలేకరి సుండుపల్లి మండల కేంద్రం నందు టైల్స్ షాప్ నందు సంఘసేవకులు డా. సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 35 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని నిర్వాహకుడు డా. సయ్యద్ అహ్మద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు అజయ్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతమ్మ, కో ఆప్షన్ మెంబర్ కలీం బాషా, జేసీఎస్ కన్వీనర్ రెహ్మాన్ ఖాన్, విద్యార్థి సంఘ నాయకులు నాగేంద్ర నాయక్, గంగిరెడ్డి రెడ్డి, జాస్మిన్ ,భూపతియాదవ్, సయ్యద్ మస్తాన్, హరి,నయీమ్, సమీర్, అఫ్తాబ్, షారుక్, నదీమ్, గణేష్,మహేష్, చందు,వెంకటేష్, రమేష్ కత్తి, షాన్వాజ్, మరియు దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రెడ్డెప్ప, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# గవరపాలెం హైస్కూల్లో 76-77 పూర్వపు విద్యార్థులు అన్న సమారాధన



(అనకాపల్లి.జనవరి13,తరణం ప్రతినిధి)జీవీఎంసీ గవరపాలెం హైస్కూల్లో 1976 -77 సంవత్సరంలో టెన్త్ క్లాస్ చదువుకున్న పూర్వపు విద్యార్థులు ఈరోజు ఉదయం

గవరపాలెం హైస్కూల్లో సుమారు 40 మంది గత స్మృతులను స్మరించుకుంటూ ఒకరినొకరు చేయి చేయి కలిపి ఆనందంగా ఉత్సవంగా గడిపారు.గతంలో ఏ స్కూల్లో చదువుకున్న వారు ఉన్నతమైన విద్యను అభ్యసించి కొంతమంది ఉపాధ్యాయులు,స్టీల్ ప్లాంట్

ఉద్యోగులుగా,పోలీస్ డిపార్ట్మెంట్,ప్రైవేటు ఉద్యోగులుగా, వ్యవసాయదారులుగా, వ్యాపారవేత్తలుగా స్థిరపడ్డారని నూతనంగా ఎన్నికైన కన్వీనర్ కాండ్రేగుల దుర్గాప్రసాద్ తెలిపారు.కో కన్వీనర్ గా ఎన్నికైన కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ మీ స్కూల్లో 76 -77లో చదువుకున్న వారు బాగా స్థిరపడ్డారని వారి పిల్లలు కూడా ఉన్నతమైన స్థితిలో ఉన్నారని ప్రతి సంవత్సరం కలుసుకొని ముచ్చట్లు చెప్పుకుంటూ సంక్రాంతి ముందు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మరలా వచ్చే సంవత్సరం కలుసుకోవడానికి కమిటీకి నిధులు ఏర్పాటు చేశారని సభ్యులందరూ కలిపి 15000 రూపాయలు సమకూర్చాలని సత్యనారాయణ తెలిపారు. ఎన్ని పనులు ఉన్నప్పటికీ నాటి స్నేహితులు, కలుసుకోవడానికి సమయం హెచ్చించి ఇక్కడికి వచ్చారని అలాగే ప్రతి సంవత్సరం కూడా అందరం కలుసుకొని ఆనందంగా గడపాలని సత్యనారాయణ ఆశాభావం వ్యక్తపరిచారు.

# త్వరలో అన్నా క్యాంటీన్, పార్టీ కార్యాలయం ప్రారంభం

### రాజంపేట టిడిపి నేత గంటా నరహరి



సిద్ధవటం జనవరి 13(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండల కేంద్రమైన సిద్ధవటం నందు త్వరలో అన్నా క్యాంటీన్, తెలుగుదేశం పార్టీ కార్యాలయం లు ప్రారంభించనున్నట్లు రాజంపేట టిడిపి నేత గంటా నరహరి తెలిపారు శనివారం ఆయన సిద్దవటంలోని స్టేట్ బ్యాంక్ పక్కన గల భవనాన్ని ఆయన పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆకలిని తీర్చేంచ్చేందుకోసంఅన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నాగమణి రెడ్డి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు రాజంపేట నాయకులు ధన్య సుబ్బనసయ్య నాయుడు రాజంపేట నియోజవర్గం యువ నాయకులు రాజేష్ నాయుడు జ్యోతి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల్లో వెలుగులు నింపాలన్నదే కే.కే. రెడ్డి లక్ష్యం

### సంక్రాంతి సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ
### భారీగా తరలివచ్చిన గ్రామ ప్రజలు

రాజంపేట. జనవరి. 13 (తరణం ప్రతినిధి) ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని అక్షరాల నిజం చేసి చూపిస్తూ ఎంతోమంది నిరుపేదల కుటుంబాలలో వెలుగులు నింపుతున్న ఎన్నారై కే.కే. రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని వీరబల్లి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ చిన్నపరెడ్డి, ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పోతుల వెంకటరామిరెడ్డి అన్నారు. శ్రీమతి మన్నూరు రామలక్ష్మమ్మ, మన్నూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి పంచాయతీలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చుట్టుపక్కల ఉన్నటువంటి 13 పల్లెల్లో ఉన్నటువంటి నిరుపేదలకు ఖరీదైన చీరలను, పంచలను, చిన్నపిల్లలకు టీ షర్టులను అట్టహాసంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది డబ్బులు సంపాదిస్తారే కానీ ఖర్చు పెట్టేందుకు ఆసక్తి చూపరన్నారు. అయితే అందుకు భిన్నంగా కేకే రెడ్డి జన్మనిచ్చిన సొంతూరి రుణం తీర్చుకునేందుకు తాను అమెరికాలో ఉంటూ సంపాదించిన సొమ్ముతో ప్రతి సంవత్సరం పేద ప్రజల కోసం సంక్రాంతికి బట్టలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఒకవైపు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే మరోవైపు ఆధ్యాత్మికంగా ప్రజల్లో భక్తి భావనను పెంపొందించేందుకు దేవాలయాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నరు. రానున్న రోజుల్లో కూడా తన తల్లిదండ్రుల ఫౌండేషన్ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం వీడియో కాల్ ద్వారా కేకే రెడ్డి పెద్ద కారంపల్లి ప్రజలకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకరంపల్లి పంచాయతీలో ఉన్నటువంటి నిరుపేద ప్రజలకు తమ ఫౌండేషన్ ద్వారా రానున్న రోజుల్లో మరెన్నో నిరంతర సేవా కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందన్నారు. అంతకు మునుపు కేకే రెడ్డికి జన్మనిచ్చిన మాతృమూర్తి రామలక్ష్మమ్మను



ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు అభినందించి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్లా, రాఘవేంద్ర వర్మ, ఎస్ ఎం డి భాష, పంతుల పవన్ కుమార్, కొండూరు జనార్దన్ రాజు, కుటుంబ సభ్యులు మన్నూరు వెంకటసుబ్బారెడ్డి, శుభోద్ రెడ్డి నారాయణరెడ్డి, అశోక్ రెడ్డి, శివరామిరెడ్డి, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బట్టల పంపిణీకి అనూహ్య స్పందన..మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి గ్రామపంచాయతీలో ఎన్నారై కే.కే. రెడ్డి స్వగృహంలో శ్రీమతి మన్నూరు రామలక్ష్మమ్మ, మన్నూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బట్టల పంపిణీకి అనూహ్య స్పందన వచ్చింది. పంచాయతీలో ఉన్నటువంటి సుమారు 13 పల్లెల నుండి 1000 మందికి పైగా బట్టల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేద ప్రజలకు నాణ్యత మైన మరియు ఖరీదైన వస్త్రాలను సంక్రాంతి కానుకగా అందిస్తున్న కేకే రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద కారంపల్లి పంచాయతీలో ఉన్నటువంటి నిరుపేద ప్రజలకు ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలకు జీవితాంతం రుణపడి ఉంటామని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

14.01_Thur-Tharanam 1-8.qxd 1/13/2024 8:51 PM Page 3



# శ్రీ తాళమ్మ అమ్మవారిని ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే వరప్రసాద్ రావు
### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్
### పొనక దేవసేనమ్మ డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి



నెల్లూరు జనవరి 13(తరణం బ్యూరో )భోగి పండుగను పురస్కరించుకుని ముందు రోజు శ్రీ తాళమ్మ అమ్మవారి గ్రామోత్సవం గూడూరు పట్టణంలో నిర్వహించడం ఆనవాయితీఈ క్రమంలో భాగంగా పట్టణంలోని తాళమ్మ దేవాలయంలో శనివారం మద్యాహ్నం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్చఆంధ్ర సంస్ధ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం వారు గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్ధ చైర్ పర్సన్ దేవసేనమ్మను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాసిన నాగులు గిరిబాబు కోదండరామయ్య సురేష్ రెడ్డి ముని అన్నం మురళి తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెల్విన్ జోన్స్ జయంతి.

### రోగులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ.
### అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.

మదనపల్లె జనవరి 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ 145వ జన్మ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం తో పాటు అయన అందించిన సేవలను స్మరించు కొంటు వారి స్ఫూర్తి ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే అయన జయంతి సందర్భంగా సుమారు 45 మంది కి పైగా రోగులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ జనవరి 1879న అరిజోన (అమెరికా)లో జన్మించిన మెల్విన్ జోన్స్ తన మిత్రులు మరియు సేవాగుణం కలిగిన పౌరులతో కలిసి సమాజహిత సేవా కార్యక్రమాలను చేయాలనే ఆలోచనతో 1917 జూన్ 7 న లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థను ప్రారంభంచారని గుర్తు చేశారు. అనంతరం తన వృత్తిని వదులు కొని జీవితాంతం లయన్స్ క్లబ్స్ సేవల విస్తరణకు మాత్రమే అంకితం అయ్యారని తెలిపారు. నిస్వార్థ సేవలు



అందించడమే ఏకైక లక్ష్యం గా ఏర్పాటైన లయన్స్ క్లబ్ ను మరింత ముందుకు తీసుకు వెళ్లి ప్రజలకు చేరువ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంజెఎఫ్, పిఆర్వో లయన్ గౌతమ్ రెడ్డి, లయన్ కె ఎస్ ఎస్ ప్రసాద్, లయన్ డాక్టర్ నివేదిత, లయన్ సుధాకర్ నాయుడు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం

### టిడిపి నేత గంటా నరహరి



రాజంపేట జనవరి 13 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణంలోని పేద ప్రజలకు అన్నా క్యాంటీన్ ద్వారా ఉచితంగా అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం అని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా నరహరి అన్నారు. శనివారంరాజంపేట పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ దగ్గర పెద్ద ఎత్తున బారులు తీసిన పేద ప్రజలు. పేదలకు అన్నధానం చేసి,వారితో కలిసి భోజనం చేసి,భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు గంటా నరహరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పేదలకు తక్కువ ధరకే భోజనాన్ని అందించాలన్న లక్ష్యంతో అన్న క్యాంటీన్లను నారా



చంద్రబాబు నాయుడు లాంచనుగా ప్రారంభించారన్నారు. అప్పటినుండి మూడు పూటలా క్వాలిటీ, క్వాంటిటీ విషయంలో రాజీ పడకుండా పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం జరిగిందన్నారు పేదలకు పట్టెడు అన్నం పెట్టే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారన్నారు అన్నా క్యాంటీన్ ద్వారా పేదలందరికీ ఆహారాన్ని కేవలం ఐదు రూపాయలకే అందించడం జరిగిందన్నారు. కానీ 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్ లను రద్దుచేసి పేదలకు అన్నం లేకుండా చేసిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దే నన్నారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడుతుందని, తిరిగి రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజల కోసం అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.పేదలకు అన్నా క్యాంటీన్ ద్వారా అన్నదానం చేయడం తనకు పూర్వజన్మ శుక్రతం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంటా నరహరి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల మెటీరియల్ పంపిణీ




సిద్ధవటం మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో సంక్రాంతి పండుగ సందర్భంగా గంటా నరహరి ఆదేశాల మేరకు తెలుగింటి ఆడపడుచులు కు ఇంటిముందు ముగ్గులు రంగులహరివిల్లులు వేయుటకు ముగ్గుల మెటీరియల్ ఇంటింటికీ పంపిణీ చేశారు జరిగింది ఈకార్యక్రమంలో భాగంగా గంటా నరహరి సిద్ధవటం మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో నీ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అని అన్నివర్గాల వారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నాగముని రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు, రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి బండి ఓబులేసు, బీసీ సెల్ అధికార ప్రతినిధి జింక శివ, జ్యోతి సుబ్బారెడ్డి,ములపల్లి రాజశేఖర్, పిచ్చిరెడ్డి, ప్రసాద్ నాయుడు,మాజీ సర్పంచ్ లక్ష్మి దేవి, కళ్యాణ్, వంకర సుబ్బయ్య, కాడే రెడ్డయ్య నరసింహులు, వెంకటేష్, సుబ్బయ్య, భాస్కర్ , మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# హ్యాండ్ బాల్ ఛాంపియన్ వెస్ట్ గోదావరి

### ముగిసిన పసుపులేటి బ్రహ్మయ్య స్మారక పోటీలు.

రాజంపేట.జనవరి.13 (తరణం ప్రతినిధి) ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు రాజంపేట మాజీ శాసనసభ్యులు స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య 68వజయంతి సందర్భంగా ఆయన కుమారులలైన జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ పసుపులేటి వీర ప్రదీప్ కుమార్ , ఆర్గనైజ్ సెక్రెటరీ వీర పవన్ కుమార్ లు పసుపులేటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజంపేట మండలం తాళ్లపాక రోడ్డులోని శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల నందు 45వ రాష్ట్ర స్థాయి బాలికల అండర్ 19 హాండ్ బాల్ పోటీలో ఛాంపియన్గా వెస్ట్ గోదావరి నిలిచింది. అదేవిధంగా విజయనగరం జట్టు ద్వితీయస్థానం ,కర్నూలు జట్టు మూడో స్థానంలో నిలచి కప్పులతో పాటు పథకాలను కైవసం చేసుకున్నాయి ఈ పోటీలకు రాష్ట్రంలోని 12జిల్లాలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు. వీరందరికీ పసుపులేటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాన్వి పాఠశాలలో భోజన రవాణా వసతి తో పాటుఅన్ని రకాల వసతులను కల్పించారు. క్రీడా దుస్తులను అందజేశారు. అనంతరం కోచ్ లు, మేనేజర్లు, రెఫరీస్ లు స్టేట్ సెక్రటరీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్రఆర్గనైజ్ సెక్రెటరీ రామాంజనేయులు , టెక్నికల్ కమిటీ చైర్మన్ ఎస్ చంద్రశేఖర రావు, రిఫ్రిస్ బోర్డు చైర్మన్ ఎం. సురేష్ కుమార్ ల ఆధ్వర్యంలో క్రీడాకారులకు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడా కారులకు బ్రహ్మయ్య కుమారు ప్రదీప్ పవణ్ గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ డాక్టర్ సి సుధాకర్ చేతుల మీదుగా ఓవరాల్



ఛాంపియన్షిప్ కప్పును అందజేశారు .ఈ పోటీల్లో ఛాంపియన్గా నిలిచిన వెస్ట్ గోదా వరి బీహార్ రాష్ట్రంలో ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు జాతీయస్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండూరు భరత్ కుమార్ రాజు, ప్రిన్సిపాల్ విజయనిర్మల, సిగ జయరాం, శ్రీనిధి, ప్రభాకర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బివైఎస్ మల్టీ టాలెంట్స్ సంక్రాతి సంబరాలు, ముగ్గుల పోటీ.

### సందడి చేసిన గాలి పటాలు.



మదనపల్లె జనవరి 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :బివైఎస్ మల్టీ టాలెంట్స్ ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలు, ముగ్గుల పోటీ లు నిర్వహించారు. శనివారం స్థానిక బీటి కళాశాల నందు జరిగిన ఈ పోటీలలో పలువురు ఆసక్తి గా పాల్గొని ముగ్గులు వేయడం లో తమ ప్రతిభ ను కనబర్చారు. అలాగే గాలి పటాలను ఎగుర వేశారు. భాను ప్రకాష్ రెడ్డి, బయ్యారెడ్డి, రాజు, గుల్షన్ దిలీప్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ముఖ్యంగా ప్రాచాత్య పోకడలతో సంస్కృతి సాంప్రదాయాలను యువత విస్మరించరాదనే సదుద్దేశంతో పండుగల ప్రత్యేకతను భావి తరాలకు అందించాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ముఖ్యంగా దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలలో పండుగలకు ఎంతో ప్రత్యేకత ఉన్నదని అందులో అతి పెద్ద పండుగ సంక్రాంతి అని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను చాటి చెబుతూ సమాజానికి సందేశాన్ని ఇచ్చే విధంగా ఈ సంబరాలు నిర్వహిస్తున్నామని ఆదివారం ఫ్యాన్సీ డ్రెస్ ప్రోగ్రామ్ తో పాటు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో ఈశ్వరమ్మ, అంజలి, వసంత, రాధమ్మ, సిరివెన్నెల, దివ్య, ఎస్ అమీర్జాన్, షేక్ మహమ్మద్ అలీ లు పాల్గొన్నారు.

# తోటపల్లి లో 28 కోట్లు 50 లక్షలు నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు

### మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు జనవరి 13(తరణం బ్యూరో )రాష్ట్ర ప్రజల గుండె చప్పుడు కనుగుణంగా పనిచేయటమే లక్ష్యంగా పెట్టుకుని అవినీతి లేని పరిపాలననందించామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు.శనివారం తోటపల్లిగూడూరు మండలం లో తోటపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం, సిమెంట్ రోడ్లు, డ్రైన్లు వంటి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని మేళవించి గ్రామాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించామన్నారు.



ఇప్పటివరకు తోటపల్లి గ్రామానికి సంబంధించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు 4 కోట్ల 80 లక్షల రూపాయలు వెచ్చించామని, అదే సమయంలో వివిధ సంక్షేమ పథకాల కింద 23 కోట్ల 70 లక్షల నిధులు నేరుగా వారి వారి ఖాతాల్లో జమ చేయటం జరిగిందన్నారు. అంటే కేవలం తోటపల్లి గ్రామానికి 28 కోట్ల 50 లక్షల నిధులు ఖర్చు చేసామన్నారు. కరోనా కష్టకాలం, తుఫాన్లు వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలిచామన్నారు. ప్రభుత్వపరంగా పంటలకు సరైన గిట్టుబాటు ధర ప్రకటించి దళారులకు కొమ్ముగాయకుండా, రైతులను ఆదుకున్నందునే గిట్టుబాటు ధర కన్నా 25 శాతం అధికంగా ఆదాయం రైతులకు అందించామన్నారు. అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో వ్యక్తిగత సమస్యలు మినహాయించి గ్రామాల మౌలిక వసతులకు సంబంధించి సున్నా శాతం అర్జీలు లక్ష్యంగా పనిచేసి సాధించామన్నారు. ఇందుకుగాను కృషిచేసిన వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది అందరికీ ధన్యవాదాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ సుధీర్ రెడ్డి, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# అతికారి దినేష్ ఆధ్వర్యంలో వైభవంగా మన ఊరు మన రంగవల్లులు పోటీలు

**పలు మండలాలో జనసేన ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు**

**విజేతలకు నగదు బహుమతులు అందజేసిన అతికారి దినేష్, అతికారి కృష్ణ**





రాజంపేట. జనవరి. 13 (తరణం ప్రతినిధి) జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాజంపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో మన ఊరు మన రంగవల్లుల పోటీలు వీర మహిళల సంక్రాంతి సంబరాలను శనివారం పలు మండలాలలో అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిధులుగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్, రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోటీలలో పలువురు వీర మహిళలు వేసిన ముగ్గులను ఎంతోమందిని ఆకర్షించాయి. పలువురు మహిళలు విరివిగా పాల్గొని పోటా పోటీగా రంగవల్లలను వేయడం జరిగింది. అనంతరం రాజంపేట సమన్వయకర్త అతికారి దినేష్, పార్టీ నాయకులు అతికారి కృష్ణ మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ ప్రతి కుటుంబంలో సంతోషాలను వెల్లి విరియాలన్నారు. ఇక వైసిపి పాలన ముగియడం తప్పదని రానున్నది జనసేన, టిడిపి పాలన అని ఆయన అన్నారు. ఈ సంక్రాంతి వైసిపి వారికి చివరి పండగ అన్నారు. ఈ పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాలు పండుగ అనే మాటను మరిచారన్నారు. నిత్యావసర వస్తువులు అన్ని పెనుభారంగా మారడం జరిగిందన్నారు. వీటన్నీటి చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉందన్నారు. అనంతరం గెలుపొందిన వీరమహిళలకు నగదు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి బహుమతిగా వీర మహిళకు 30 వేలు, రెండవ బహుమతి గెలుపొందిన వారికి 20 వేలు, మూడవ బహుమతి పొందిన వీర మహిళకు 10 వేల రూపాయలను నగదు బహుమతులుగా అందజేయడం జరిగింది. రాజంపేట నియోజకవర్గం లోని ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట, నందలూరు మండలాలకు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, పలువురు ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు.

**కలెక్టర్ హరి నారాయణన్**



నెల్లూరు జనవరి 13(తరణం బ్యూరో )భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది ప్రజా ప్రతినిధుల సహకారంతో అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి పథంలో పయనించిందని, ఈ ఏడాది కూడా జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయం ,సహాయ సహకారాలతో జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, సిరి సంపదలు, భోగ భాగ్యాలతో పాడిపంటలతో అన్నదాతలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు లభించి ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# ముగ్గురాళ్ల కుంభకోణం లో అసలైన దోషులను శిక్షించాలి

**పోతుగుంట రమేష్ నాయుడు**



రాజంపేట. జనవరి. 13 (తరణం ప్రతినిధి) మంగంపేట ముగ్గురాళ్ళ కుంభకోణంలో అసలైన దోషులను శిక్షించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జి పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతినిధి బృందం మంగంపేటలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బెరైటీస్ గనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ గత కొంతకాలం నుంచి ఈ బెరైటీస్ గనుల్లో సీ గ్రేడ్ రాయి రాయించుకొని ఏ గ్రేడ్ రాయితో వ్యాపారం చేసిన బడా నాయకులను, ఉన్నత స్థాయి ఉద్యోగులను వదిలిపెట్టి చిన్న-చిన్న ఉద్యోగాలు చేసుకున్న వారిపై చర్యలు తీసుకున్నారు తప్ప ఇంతవరకు అసలైన దోషులను శిక్షించలేదన్నారు. అక్కడ ఉన్నత స్థాయిలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు పై గాని, ప్రముఖ కాంట్రాక్టర్లుగా చలామణి అవుతూ వారికి సహకరించిన వారిపై గాని ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు ఆ ముగ్గు రాళ్ళల్లో అక్రమంగా సంపాదించిన డబ్బుతో రైల్వే కోడూరు, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఆ యువ నాయకుడు భారీగా విరాళాలు ఇచ్చి ప్రజల ఓట్లు కొనుక్కోవడానికి సిద్ధంగా ఉన్నాడని అన్నారు. ఇప్పటికైనా అసలైన దోషులను శిక్షించాలని, లేకపోతే సంక్రాంతి పండగ తర్వాత ఢిల్లీకి వెళ్లి కేంద్ర మైనింగ్ శాఖ మంత్రికి సవివరంగా ఈ కుంభకోణాల గురించి తెలియజేసి జాతీయ స్థాయిలో విచారణ వేయడానికి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, స్థానిక నాయకులు భరత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా నాయకులు కంబాల శ్రీనివాసులు, జీ.కే నాగరాజు, పెనుగొండ రమణ, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు యువజన ఉత్సవంలో భాగంగా ముగ్గుల పోటీ.




మదనపల్లె జనవరి 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో గ్రామ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చే నడపబడుతున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు యువజన ఉత్సవంలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. శనివారం స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని అయన జయంతిని జరుపుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. సాంప్రదాయాల దుస్తులతో పిండి వంటలతో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించడం తో పాటు బోగి మంటలు వేయడం జరిగింది. చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్, గ్రామజ్యోతి సర్వీస్ సొసైటీ అధ్యక్షులు బి. సుభద్రమ్మ, చైతన్య స్వచ్ఛంధ సేవ సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ జి వి ఎస్ బాబు, సంస్థ జనరల్ సెక్రటరీ ఏ కవిత రాణి, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ధాత్రి ఫౌండేషన్ నుండి సుంకారపు స్వాతి, విశ్రాంతి ఉద్యోగిని మంగమ్మ లు హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# టీడీపీ యాప్ ద్వారా ప్రజలలోకి పార్టీ కార్యక్రమాలు.

**ఉత్తమ ప్రతిభ చూపిన కార్యకర్తలకు బహుమతులు.**

**నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్.**



మదనపల్లె జనవరి 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :టీడీపీ యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ కార్య క్రమాలను ప్రజలలోకి తీసుకెళ్ళడం లో ఉత్తమ ప్రతిభ చూపిన పార్టీ కార్యకర్తలకు మదనపల్లె నియోజకవర్గం ఇంచార్జి మరియు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ బహుమతులు అందజేశారు. శనివారం నేరుగా కార్యకర్తలను కలుసు కొని వారి సేవలను అభినందించారు. టీడీపీ యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్ళి ఉత్తమ ప్రతిభ చూపిన టిడిపి కార్యకర్తలు దయాకర్, సుబ్రమణ్యం రెడ్డి, పర్వీన్, దీక్షిత్ లను దుశ్శాలువతో సన్మానించి తెలుగుదేశం పార్టీ జెండాలను బహుకరించారు. ఇదే స్ఫూర్తి ని మున్ముందు కొన సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి రూరల్ అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, మేకల రెడ్డి శేఖర్, మదనపల్లి నియోజక వర్గ ఐటీడీపీ అధ్యక్షులు కాశీ శ్రీరామ్ వాల్మీకి, పసుపు లేటి శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆప్ కి ఆవాజ్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



అన్నమయ్య జనవరి 13 (తరణం బ్యూరో) ఆప్ కీ ఆవాజ్ నూతన సంవ త్సర ఉర్దూ మరియు ఆంగ్ల క్యాలెండర్ ను షేక్.మహబూబ్ బాషా కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కె. జీవానందం ఎ.పి.వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీ నర్ చేతుల మీదు గా ఆవిష్కరించారు. రాయచోటి మండల రెవెన్యూ కార్యాల యం సమీపంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన నూతన సంవత్సర క్యాలెం డర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆప్ కీ ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మక్బూల్ తోబాటు పి.రామాంజనేయులు ఎం.ఆర్. పి.ఎస్ జాతీయ కార్యదర్శి,ఎం.విశ్వనాథ సి.పి.ఎం (ఎమ్.ఎల్) లిబరేషన్ జిల్లా కన్వీనర్ పి.అక్బర్ (బాస్) కార్యకర్త,సి. పామయ్య,నవత యువజన సంఘం అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీల అభివృద్ధి వేదికగా ఏర్పడ్డ ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ మైనా రిటీ, పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం వారి అభివృద్ధి, భద్రత, లౌకికవాదం నినాదంతో రాజీలేని పోరాటం సాగిస్తుండడం అభినంద నీయమన్నారు. కమిటీ పేదల విశాల ప్రయోజనాల కోసం చేపట్టే ఎలాంటి ఉద్యమాలకైనా తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన యల్లటూరు శ్రీనివాసరాజు



రాజంపేట. జనవరి .13 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె గ్రామపంచాయతీ పరిధిలో రబ్బర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను రాజంపేట నియోజకవర్గ జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు సహకారంతో నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్ విజేతలకు ప్రథమ బహుమతిగా 15 వేల రూపాయలు,ద్వితీయ బహుమతిగా 10,000 రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ మరియు కమిటీ సభ్యులు మనీ, కాశి, వెంకటేష్,ఎం సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, శివ, భార్గవ్, సుబ్రహ్మణ్యం, షంషీర్, వై సుబ్రహ్మణ్యం, సుబ్బు, అస్లాం, తల్కా,నవీన్, శివ మరియు సాయి తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, సంక్రాంతి శుభాకాంక్షలు

**-తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు**



ఒంగోలు జనవరి 13 (తరణం బ్యూరో)తెలుగు లోగిళ్లలో అతి ముఖ్యమైన పెద్ద పండుగ సంక్రాంతి. ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలితెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రతి ఇంట్లో భోగభాగ్యాలు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నిండాలి. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కడ ఉన్నా సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలి అని అన్నారు. పిల్లల కేరింతలు, పిండి వంటల ఘుమఘుమలు, గంగిరెద్దుల విన్యాసాలు, ఆటపాటలతో పండుగ వేళ సంతోషంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మీ అందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్.

ఖానాపూర్ జనవరి 13(తరణం బ్యూరో) విద్యతో పాటు యువత క్రీడల్లో రాణించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ 2024 సీజన్ 2 క్రికెట్ పోటీలను ప్రారంభించారు కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కూచడి శ్రీహరి రావు మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్ అమనుళ్ళ తోట సత్యం మాజీ మార్కెట్ చెర్మెన్ గంగ నర్సయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రమేష్ లు క్రీడాకారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా భోజ్జు పటేల్ మాట్లాడుతూక్రీడాకారులు పట్టుదలతో ఆటలు ఆడితే విజయం సాధించడానికి సులువుగా ఉ ంటుందన్నారు. ఖానాపూర్ ప్రాంత క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. క్రీడాకారులు క్రమశిక్షణతో పోటీలలో పాల్గొని ఈ ప్రాంత పేరును నిలబెట్టాలన్నారు. ఖానాపూర్ ప్రీమియర్ లీగ్ 2024 క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మైదానంలో తొలి మ్యాచ్



ఆడుతున్న ఇరుజట్ల క్రీడాకారులతో పరిచయం చేసుకొని కాసేపు వారితో క్రికెట్ ఆడి ఆచ్చార్య పరిచారు.ఇందులో స్థానిక ప్రజా లు కాంగ్రెస్ నాయకులు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడా పోటీల్లో కలిసిన అసెంబ్లీ ప్రత్యర్థులు ఎమ్మెల్యే బొజ్జు, జాన్సన్ నాయక్




ఖానాపూర్ జనవరి 13(తరణం బ్యూరో) ఇటీవల జరిగిన ఖానాపూర్ శాసనసభ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా పోటీచేసిన మాజీ మంత్రి కేటీఆర్ మిత్రులుజాన్సన్ నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శిష్యుడు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఒకే వేదికపై ఖానాపూర్ లో కలిశారు దీంతో వీరి కలయిక పట్ల ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆశ్చర్యం చెందారు పట్టణంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ను పిలవడం దాంతో గత ఎన్నికల్లో టిఆర్ఎస్ తరపున పోటీచేసి చేసిన ఖానాపూర్ టిఆర్ఎస్ ఇంచార్జి నాయకులు బుఖ్య జాన్సన్ నాయకుల కలయిక చూపర్లను ఆకట్టుకుంది గెలుపోటములు సహజం అన్నట్లు దయనందిక జీవన ప్రమాణంలో తమ వంతు కర్తవ్యాలను నిర్వహించుకోవడం పరిపాటని బొజ్జుపటేల్, జాన్సన్ నాయకులు తెలియజేశారు కార్యక్రమంలో పాల్గొన్న ఇద్దరు నాయకులు ఆకర్షితులగా నిలిచారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పార్టీలపరంగా పోరుబాట పట్టనున్నారు

# అంగరంగ వైభవంగా గోదా కళ్యాణం పాల్గొన్న ఎమ్మెల్యే బోజ్జు పటేల్



ఖానాపూర్ జనవరి 13(తరణం బ్యూరో) ఇతర వాహిని గౌతమీ తీరానప్రతి ఏటా జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో గోదా రంగనాయకుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది పండితులు డాక్టర్ చక్రపాణి నరసింహమూర్తి వేదమంత్రాలతో కళ్యాణ తంతు జరగా ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే గుజ్జు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున అధ్యక్షులు రాజన్న సన్మానించారు దేవస్థానంలోఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో మంచి పెరగాలన్నారు. గోదారంగనాయకుల అనుగ్రహము నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తితో ఆరాధించి భగవంతుని పొందిన మహా భక్తురాలు గోదాదేవి దహన్ మాస వ్రతాన్ని భక్తులకు క్లుప్తంగా పండితులు చక్రపాణి నరసింహా మూర్తి వివరించారు పలువురు దంపతులు గోదా కళ్యాణం లో కూర్చొని పునీతులయ్యారుఅంతకు ముందు ఆగమ అర్చకులు శ్రీమాన్ వాసుదేవచార్యులు, శ్రీ నర్సింహామూర్తి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేశ్, కోశాధికారి ఉషాకొల సుధాకర్,రాం భీమయ్య, రాజురా సత్యం, తోట సత్యం, కాడార్ల గంగా నర్సయ్య, పొలంపెల్లి సచిన్,జంగిలి శంకర్, లింగాల రాము, లక్ష్మణ్,కొండ నారాయణ, రాజేందర్ తదితరులు లతో పాటు హిందు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజ్యం సురేష్ తిరుపతి డాక్టర్ రామ్ మాజీ మంత్రి వ్యక్తి గత సహాయకుల్లు కృష్ణంరాజు దంపతులు తదితరులు పాల్గొన్నారు అనంతరం తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం లో భక్తులు పాల్గొన్నారు

# అధైర్య పడొద్దు మెరుగైన వైద్యంతో నడిపిస్తా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ భరోసా



ఖానాపూర్ జనవరి 13(తరణం బ్యూరో) ఇటీవల విద్యుత్ ప్రమాదంలో పూర్తిగా ఒక కాలు కోల్పోయిన బాలుడిని పరామర్శించి అధర్య పడొద్దు మెరుగైన వైద్యం అందించి కృత్రిమ కాలు అమర్చి నడిపిస్తానని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ బాలునికి భరోసా ఇచ్చారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శనివారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించి తిరుగు ప్రయాణం అవుతున్న ఎమ్మెల్యే పటేల్ మార్గమధ్యలో కాలు లేకుండా పట్టితో ఆటో వెళ్తున్న బాలునపై కన్ను పడింది వెంటనే కారు అపి ఆటోలో పయనిస్తున్న బాలుడు నాగచైతన్యను పరామర్శించి వారి కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు జరిగిన సంఘటనను తిరిగి తీసుకురాకున్న, భవిష్యత్తులో బాలుడికి అంగవైకల్యం అడ్డు రాకుండా సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి సహకారం అందిస్తామని అన్నారు దస్తురాబాద్ మండలానికి చెందిన నాగ చైతన్య అనే బాలుడు విద్యుత్ ఘాతానికి గురై కాలు కోల్పోయిన సంగతి విదితమే ఎమ్మెల్యే ఔధర్యం ఈ ప్రాంత ప్రజలను, బాధితుని తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల నుఆనందం వ్యక్తం చేస్తూ సామాన్య మానవుల ప్రతి విషయంలో స్పందిస్తున్న ఎమ్మెల్యే బొజ్జును పలువురు ప్రశంసించారు

# నూతన సంవత్సరంలో అన్నీ శుభాలే సమకూరాలి

## -డీ.జే.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్



హైదరాబాద్ జనవరి 13 (తరణం బ్యూరో) నూతన సంవత్సరంలో అన్నీ శుభాలే సమకూరాలని, అనుకున్న పనులన్నీ నెరవేరాలని,ఏడాది పొడుగునా ఇంటింటా సిరుల కాంతులు విలసిల్లాలని అభిలషించారు.తెలంగాణ రాష్ట్ర నాతోటి పత్రికల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు డీ.జే.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆనందాల సంక్రాంతి రోజున ప్రజలు చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుతూ ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని డీ.జే.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని డీ.జే.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేదికలుగా మారుతాయని ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్ళకు పండగ సమయానికి చేరుకొని సందడిగా మారుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయం వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు అక్కడ ఉండే సందడి ఎంతో ఆనందాన్నిస్తుందని ధాన్యం ఇళ్ళకు రావడంతో పాటు సిరిసంపదలతో రైతులతో పాటు అందరూ జరుపుకొనే ఈ సంక్రాంతి పండగ ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొందని డీ.జే.ఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ అన్నారు. గ్రామాలతో పాటు ప్రస్తుతం పట్టణాల్లో సైతం భోగి మంటలు, ముగ్గులు, గంగిరెద్దులు, హరిదాసు పాటలు, గాలిపటాల సందడితో పాటు ఇళ్ళల్లో పిండివంటల తయారీతో సంక్రాంతి శోభను సంతరించుకొని మంచి వాతావరణంలో ప్రజలు గడుపుతారని తెలిపారు. గాలి పతంగీలు ఎగురవేసే సమయంలో విద్యుత్తు వైర్లు, ఇళ్ళపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆనందోత్సాహాల మధ్య పండగ జరుపుకోవాలని విజయ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీ.జే.ఫ్ కార్యదర్శి విజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# గోదా కళ్యాణం లో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్



ఖానాపూర్ జనవరి 13(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో శనివారం శ్రీ గోదా రంగనాదుల కళ్యాణం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఖానాపూర్ టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బుఖ్యజాన్సన్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పండితులు చక్రపాణి నరసింహమూర్తి ఆశీర్వదించారు ఇందులో ఖానాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ టిఆర్ఎస్ నాయకులు రాజ గంగన్న గౌరీకర్ రాజు కోఆప్షన్ సభ్యులుబండారికిషన్ తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన

## కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్

శేరిలింగంపల్లి, జనవరి 13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్. శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ విలేజ్ లోని కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు హాజరై, రంగవల్లులతో వేసిన ముగ్గులను తిలకించి, ముగ్గుల పోటీలలో పాల్గొని, గెలిచిన విజేతలకు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభా కాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు కేశం పుణ్యవతి, రఫియా బేగం, సంగీత, సునీత, షాహిజా, లక్ష్మమ్మ, రమాదేవి, రేవతి, జి. లక్ష్మమ్మ, సుజాత, లావణ్య, పూజిత, సునీత, సరిత, మమత, శ్వేత, మాధవి, నీలం రాము, కేశం కుమార్, నీలం లక్ష్మణ్,



మొహ్మద్ ఖాసీం, యాదగిరి, శ్రీను, శ్రీకాంత్, రాజు, నగేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామస్వామి యాదవ్

శేరిలింగంపల్లి, జనవరి 13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చందానగర్ సర్కిల్ పరిధిలో గల బాలాజీ నిర్మల్ రత్నా అపార్ట్ మెంట్లు, ఇంద్రారెడ్డి, ఆల్విన్ కాలనీ, ఎఫ్.సి.ఐ కాలనీ, పిపి నగర్ లలో గల మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్నాము. ప్రతి కాలనీకి ప్రథమ, ద్వితీయ, తృతీయ, ఐదు కన్సొలేషన్ ప్రోత్సాహక బహుమతులు అంద జేస్తున్నామని కొమిరిశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం సాయిబాబా రామస్వామి యాదవులు మాట్లాడుతూ..ఆరోగ్యాన్ని, పారిశుధ్యాన్ని, విజ్ఞానాన్ని మేళవించే సనాతన సాంప్రదాయమే ఇంటి ముందు ముగ్గులు వేయడం అని అన్నారు. ఈ ముగ్గులు అనేక రకాలు. ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశు భ్ర పరిచి, గోమయంతో కళ్ళాపి చల్లి, బియ్యపు పిండితో రకరకాల రంగవల్లులను కళాత్మకంగా మహిళలు తీర్చిదిద్దుతారు. ముఖ్యంగా ధనుర్మాసంలో ఈ బియ్యపు పిండి తినేందుకు చీమలుచేరి క్రిమి కీటకాలను లోపలికి రాకుండా కాపాడతాయి, అలాగే గోమయం వాసన వలన కూడా విషపూరితమైన కీటకాలు ఇంటి పరిసరాలలోకి రావు దీని వలన పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మానవులు ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం కలుగుతుంది. దీనితోపాటు చూడటానికి ఇంటి ముందు అందంగా కన్పిస్తాయి ముగ్గులు. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలకు జరిగే వ్యాయామం వలన అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నివేదికలు తెలుపుతున్నాయి అని అన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్ మెంట్ కల్చర్ బాగా పెరిగిన తరువాత మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కను మరుగవుతున్న ప్రస్తుత తరుణంలో మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరానికి అందించడానికి మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా తాటిచర్ల వరలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు చంద్రకళ, భీమమ్మ, శ్రీదేవి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్ మల్లేష్, రామారావు, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

14.01_Thur-Tharanam 1-8.qxd 1/13/2024 8:51 PM Page 6



# అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం

**-టీ డీ పీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు....**

**ముఖ్య అథిధులుగా హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం,మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి...**





అన్నమయ్య జనవరి 13( తరణం బ్యూరో) సంక్రాంతి పండుగ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి సహకారంతో జగన్మోహన్ రాజు అంగన్వాడీ కార్యకర్తలకు బట్టల పంపిణీ చేశారు. కలెక్టర్ కార్యాలయం దగ్గర గత కొద్ది రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సంఘీభావం తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీలపై ఎస్మా యాక్ట్ ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని, శాంతియుతంగా నిరసన తెలపడం కూడా నేరమా అంటూ జగన్ మోహన్ రాజు వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గద్దెనెక్కి విపరీతమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తానే అంగన్వాడీ కార్యకర్తలకు వెయ్యి రూపాయలు హెల్పర్స్ కు కేవలం 500 రూపాయలు జీతం పెంచి చేతులు దులుపుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని జగన్ మోహన్ రాజు విమర్శించారు. అంగన్వాడి వర్కర్స్ వారి జీవితంలో కోత విధించడం దారుణమని,తక్షణమే జీవో–2 ఉపసంహరించుకోవాలని వైసీపీ ప్రభుత్వాన్ని కోరారు.రానున్నది రామరాజ్యమేనని తప్పకుండా అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తెలుగుదేశం పార్టీ పరిష్కరిస్తుందని,అంగన్వాడీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# రాజంపేట నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మలిశెట్టి వెంకటరమణ



రాజంపేట. జనవరి. 13 (తరణం ప్రతినిధి)భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ రాజంపేట నియోజకవర్గం ప్రజలకు అధికారులకు, జనసేన పార్టీ జనసేన సైనికులకు, వీర మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, సిరి సంపదలు, భోగ భాగ్యాలతో పాడిపంటలతో అన్నదాతలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# సొంత నిధులతో అయ్యప్ప స్వామి ఆలయంలో మండపానికి భూమి పూజ. చేసిన ఎమ్మెల్యే.



కమలాపురం, జనవరి 13(త రణం విలేకరి)ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డితన సొంత ఖర్చుతో కమలాపురం పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అభివృద్ధి పనుల నిమిత్తం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తన సొంత నిధులు రూ.6,01,116 లతో నిర్మిస్తున్న మండపానికి భూమి పూజ చేశారు. శనివారం ఎమ్మెల్యే రాకను పురస్కరించుకుని ఆలయ గురుస్వామి కైపా నరసింహ ప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చుతూ పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కాగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ముందుగా ఆలయంలోని అయ్యప్ప స్వామి, వినాయక స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మండపం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలు, నవధాన్యాలు తదితర వాటిని భూమి పై వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా తమ కుటుంబ సభ్యులు భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి దైవభక్తిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాదొడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, ఆర్పిఎస్ఆర్, ఎస్సీ పుల్లారెడ్డి. మోహన్రెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, నిఖిల్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి. మస్తానయ్య, ఇర్ఫాన్, రామసుబ్బారెడ్డి, దేవదానం, నరసింహులు, నగేష్, సురేష్ యాదవ్, శ్రీరాం రమణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి ఆర్థిక నేరాలకు యావజ్జీవ శిక్ష తప్పదు

**- బుద్ధ నాగ జగదీష్**



(అనకాపల్లి.జనవరి13, తరణం ప్రతినిధి) గుంటూరు,తాడేపల్లి, విజయవాడలోని సీఐడీ కార్యాలయాల్లో సంతకాలు పెట్టాలంటూ సీఐడీని అడ్డం పెట్టుకొని చంద్రబాబు నాయుడుని వేధించేందుకు కుట్ర చేస్తున్నారని,అసలు జగన్ రెడ్డిపై ఉన్న కేసులకు రోజూ కోర్టుల చుట్టూ తిరిగినా సమయం చాలదని ఒకవేళ శిక్షపడితే అన్ని జన్మలకు సరిపడా యావజ్జీవ శిక్ష పడుతుందని. సొంత పార్టీ ఎం ఎల్ ఎ లు ఇతర ప్రజాప్రతినిధులు జగన్ ను నమ్మం లేదని,ఎపి లో సి ఐ డి సంస్థ వైకాపా సంస్థగా పనిచేస్తుందని,చట్టాన్ని దిక్కరించిన అధికారులందరూ శిక్షనుంచి తప్పించుకోలేరని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు దాక జగన్మోహన్ రెడ్డి తీరును, పెత్తందరీ పోకడలను వైసీపీ ఎమ్మెల్యేలు,ఎంపీలే బహిరంగంగా ఎండగడుతున్నారని,ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ జేబు సంస్థ అయిన సీఐడీని అడ్డం పెట్టుకొని చంద్రబాబు నాయుడు పై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు,తీవ్ర నేరారోపణలకు సంబంధించి జగన్ రెడ్డిపై 38 కేసులు నమోదైవున్నాయని,రూ.43 వేల కోట్ల దోపిడీపై సీబీఐ, ఈడీ చార్జిషీట్లు కూడా వేసిందని . సదరు కేసులకు సంబంధించి 3,500 వాయిదాలు తీసుకున్నారని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు.ఇది దేశంలో రికార్డ్.తాను నేరం చేయకపోతే,శిక్ష పడుతుందనే భయం లేకపోతే కోర్టు విచారణలకు హాజరై తుది తీర్పు పొందవచ్చు కదా? శిక్ష పడుతుందనే భయంతోనే కోర్టు విచారణలకు గైర్హాజరౌతూ, 12 ఏళ్ల నుంచి 3,500 వాయిదాలు తీసుకున్నారనేది చెప్పకనే చెబుతుందని రోజు పత్రికల్లో కథనాలు చూస్తున్నామని నాగ జగదీష్ అన్నారు.జగన్ ఒత్తిడితో సీబీఐ నమోదు చేసిన కేసుల్లో చంద్రబాబు వ్యక్తిగతంగా ఆర్థిక ప్రయోజనం పొందినట్టు సీఐడీ ఎలాంటి ఆధారాలను చూపలేకపోయిందని,హైకోర్టు వ్యాఖ్యానించి బెయిల్ మంజూరు చేసిందని కోర్టులో చంద్రబాబు,ఇతర టీడీపీ నేతలపై పెట్టిన కేసుల్లో సీఐడీ చార్జ్ షీటు వేయలేకపోయిందెందుకు? ఆధారాలు లేవు కాబట్టి అవి జగన్ ఒత్తిడితో పెట్టిన అక్రమ కేసులు కాబట్టి చార్జ్ షీట్ వేయలేకపోయారని, జగన్ రెడ్డిపై మోపబడిన కేసుల్లో ఒక ఏడాదిలోనే సీబీఐ,ఈడీ చార్జ్ షీట్లు వేశాయని,16 నెలలు జైల్లో ఉన్నారని జగన్ రెడ్డి కుటుంబ ఆస్తులు జప్తు చేయబడ్డయని 2004లో రూ.1.73 కోట్లు మాత్రమే ఆస్తి కలిగి వున్న జగన్ రెడ్డి 19 ఏళ్లలో రూ. 4 లక్షల కోట్లకు ఎలా అమాంతం ఎగబాకారు, ఈ రేంజ్ లో పెరిగిన మరో ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరని అందరూ సీఎంలకన్నా జగన్ రెడ్డి గొప్పవాడా? కాదు రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసి 4 లక్షల కోట్లు కొల్లగొట్టారని,16 లిస్టెడ్ కంపెనీలు, మరో 50 సూట్ కేస్ కంపెనీలు, వేలాది ఎకరాలు, 5 నగరాల్లో అదిరిపోయే ప్యాలెస్లు, ఆయనకు ఎలా వచ్చాయని నాగ జగదీశ్ ప్రశ్నించారు. 2004లో అప్పుల వల్ల హైదరాబాద్ ప్రసాద్ కంటి ఆసుపత్రి వద్ద వున్న ఇల్లు అమ్ముకునే స్థితిలో ఉన్న జగన్ రెడ్డి 19 ఏళ్లల్లోనే రూ.4 లక్షల కోట్లు ప్రజా సంపద కొల్లగొట్టారని, తన నిలువు దోపిడీపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు అధికార దుర్వినియోగంతో ఒత్తిడి చేసి సీఐడీతో చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి 53 రోజులు జైలు నిర్బంధంలో పెట్టారని నాగ జగదీశ్ ఆవేదన వ్యక్తపరిచారు. జగన్ ను 16 నెలలు జైల్లో పెడితే ఆయన అవినీతిపై దేశంలో, ప్రపంచంలో చర్చ జరిగిందని ప్రజలకు ఆయనకు మద్దతుగా రోడ్ల మీదకు రాలేదని, చంద్రబాబును 53 రోజులు అక్రమంగా జైల్లో డితే ఆయన అభివృద్ధి పై దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాలలో సంఘీభావ ప్రదర్శనలు జరిగాయని నాగ జగదీష్ తెలిపారు.

# 1ర్రిన చంద్రబాబు పర్యటనపై టీడీపీ నేతల సమీక్ష.





కమలాపురం, జనవరి 13(తరణం విలేఖరి)కమలాపురం నియోజకవర్గ ఇంచార్జీ పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "రా కదలిరా " సభ నిర్వహణకు స్థల పరిశీలన చేసిన రాష్ట్ర టీడీపీ పరిశీలకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి ,పార్థసారథి రెడ్డి, మైదుకూరు నియోజవర్గ ఇంచార్జీ పుట్టా సుధాకర్ యాదవ్, ప్రతాప్ రెడ్డి , జిల్లా మొత్తం అన్ని నియోజకవర్గాల ఇంచార్జీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగాజిల్లా టీడీపీ అధ్యక్షులు లింగారెడ్డి మాట్లాడుతూ కమలాపురం ఒక సెంటిమెంట్ అని , కమలాపురంలో ఏ కార్యక్రమం జరిగినా ఇక్కడ విజయవంతం అయితే ఇక అపజయం ఉండదని ,అందుకే కమలాపురం భహిరంగ సభకు ఎంపిక చేయడం జరిగిందని కాబట్టి అందరూ సమిష్టిగా కృషి చేసి బాబు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిమాట్లాడుతూరాష్ట్ర టీడీపీ పరిశీలకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రికి మొట్ట మొదట సొంత జిల్లాలోనే తీవ్ర వ్యతిరేకత మొదలైందని, రెండవ వ్యతిరేఖత షర్మిల నుంచీ మొదలైందని,మూడవది పులివెందుల లో ప్రజల్లో వ్యతిరేకత , నాలుగవది సొంత కుటుంబంలో వ్యతిరేఖ ఉందని హస్వాసాధం చేశారు.ఈ రాష్ట్రంలో దుష్ట పరిపాలన సాగుతున్నది దీన్ని అందరూ సమిష్టి గా ఎదుర్కొని బాబుని ముఖ్యమంత్రి నీ చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లో అంతా ఒక ఎత్తైతే కడప లో జరిగే సభ ఒక ఎత్తని తెలిపారు.దీపక్ రెడ్డి మాట్లాడుతూలోకేష్ గారితో రాష్ట్రం మొత్తం యువగలం యాత్రలో పాల్గొన్నానని , కడప జిల్లాలో జరిగిన యాత్ర గొప్పసక్సెస్ అయ్యిందని , అలాగే ఇప్పుడు ఎన్నికల యుద్ధం మొదలైందని ఆ యుద్ధంలో మనం గెలవబోతున్నమని తెలిపారు.యేరాసు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నా వయస్సు 72 సంవత్సరాలను నా జీవితంలో ఇలాంటి ముఖ్యమంత్రిని నేను చూడలేదని , మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో భయభ్రాంతులకు గురిచేసిన విషయాన్ని గుర్తు చేశారుఎందెందు వెతికినా అందందు జగన్ మోహన్ రెడ్డి ఉంటాడని ,రాష్ట్రం లో ఏ అవినీతి జరిగినా అందులో జగన్ మోహన్ రెడ్డి ఉంటాడని ఎద్దేవా చేశారుకడప జిల్లాలో జరిగే భహిరంగ సభ లు విజయవంతం అవడంతో రాష్ట్రం అంతా చర్చనీయాంశం కావాలని జగనన్న భూరక్ష పై తీవ్ర విమర్శలు చేశారు.మద్యం పై మాట్లాడుతూ ప్రొడ్యూసర్ , సెల్లర్, టాక్స్ కలెక్షన్ అన్నీ తానై జగన్ మోహన్ రెడ్డి తాగుబోతులను తాకట్టు పెట్టి ప్రపంచ బ్యాంకు దగ్గర అప్పు తెచ్చిన ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డి అని తీవ్ర విమర్శ చేశారు.

# నల్లపురెడ్డి పల్లె లో అయోధ్య రామ మందిరం అక్షింతలు

**-శ్రీరామ భక్తజన బృందము**



పులివెందుల జనవరి 13 ( తరణం ప్రతినిధి) పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె గ్రామంలో అయోధ్య రామ మందిరం అక్షింతలను శ్రీరామ భక్తజన బృందము ఆధ్వర్యంలో శివాలయం వద్ద నుంచి నల్లపురెడ్డి పల్లె వీధులలో ఊరేగింపుగా శ్రీరామ దేవాలయం కు తాళలు భజనలు ద్వారా గ్రామ పెద్దలు బలరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు చేర్చారు.అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన పవిత్రమైన అక్షింతలను ప్రతి కుటుంబానికి చేర్చాలని లక్ష్యంతో శ్రీరామ భక్తజన బృందం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామపెద్దలు, ప్రజల, యువత సహకారం తో ప్రతి ఇంటికి అయోధ్య రామమందిరం అక్షింతలు జనవరి 15 తేది లోపు,ప్రతి ఇంటికి జై శ్రీరామ్ జెండా ను అయోధ్య లో శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ట జరిగే జనవరి 22 తేది లోపు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. వై యస్ ఆర్ జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ స్వయంగా ఊరేగింపు లో అయోధ్య శ్రీరామ మందిర అక్షింతలు మోసి ఉత్సహం నింపారు. జె సి ఎస్ పులివెందుల కన్వీనర్ అజ్జుగుట్టు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యువత కలసి కట్టుగా కార్యక్రమం విజయవంతం చేయాలనీ కోరారు. ఆర్ యస్ యస్ భాస్కర్ మాట్లాడుతూ దేశం లో ఐకమత్యం చాటడానికి రామకార్యం ఉపయోగ పడుతుంది అన్నారు.భక్తజన బృందం శ్రీరాములు భాస్కర్ జయ ఆంజనేయులు శ్రీరామ భక్తి పాటలతో ఊరేగింపు లో ఎంతో ఉత్సహం నింపారు.సామాజిక కార్యకర్త వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి తో జాతీయ గీతం రామ భక్తి పాటలు ఆలపించారు. పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ రాము ,మల్లేశ్వరా రెడ్డి మాజీ ఎంపీటీసీ రామ మల్లేశ్వరా రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, భాస్కర్, ఏపీఓ గంగరాజు పాపయ్య యాదవ్ విష్ణు రామలింగ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

14.01_Thur-Tharanam 1-8.qxd 1/13/2024 8:51 PM Page 7



# రామ్ చరణ్ దంపతులకు 'అయోధ్య'కు ఆహ్వానం



ఇంటర్నెట్ డెస్క్: జనవరి 13 (తరణం బ్యూరో)అయోధ్యలో జనవరి 22న జరగనున్న శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు రామ్‌చరణ్ దంపతులకు ఆహ్వానం అందింది. ఈ మహత్కార్యాన్ని వీక్షించేందుకు పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు.ఈ నేపథ్యంలోనే రామ్‌చరణ్–ఉపాసనలను రామమందిర ట్రస్టు ప్రతినిధులు శుక్రవారం ఆహ్వానించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన అభిమానులు పంచుకుంటున్నారు.ఇప్పటివరకు చిరంజీవి, ప్రభాస్, అమితాబ్ బచ్చన్, రణ్‌బీర్ కపూర్ దంపతులు, రాజ్‌కుమార్ హిరాణీ, రోహిత్ శెట్టి, ధనుష్ తదితరులు ఈ ప్రారంభోత్సవానికి ఆహ్వానాలు అందుకున్నారు. ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు శుక్రవారం ఓ సందేశం ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవానికి దేశ ప్రజల తరఫున ప్రతినిధిగా ఉండటం తన అదృష్టమని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని 11 రోజుల పాటు ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న రామభక్తులందరికీ ఒక పవిత్రమైన సందర్భమన్నారు. మరోవైపు 'హనుమాన్' ప్రీమియర్ షోల ద్వారా వచ్చిన రూ.14.25 లక్షలను అయోధ్య రామ మందిర నిర్మాణానికి చిత్రబృందం విరాళంగా ఇవ్వనున్నట్లు పేర్కొంది.

# హనుమాన్' మొదటిరోజు కలెక్షన్స్ ఎంతంటే



ఇంటర్నెట్ డెస్క్: జనవరి 13 (తరణం బ్యూరో) చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది 'హనుమాన్'. ఇందులోని విజువల్స్‌కు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు రూ.25 కోట్ల బడ్జెట్‌తో తీసిన ఈ చిత్రం మంచి వసూళ్లను సాధిస్తోంది. అన్ని థియేటర్ల వద్ద హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. వరల్డ్‌వైడ్‌గా మొదటి రోజు ఈ చిత్రం రూ.21 కోట్లు రాబట్టినట్లు సినీ విశ్లేషకుల అంచనా. దీంతో త్వరలో థియేటర్ల సంఖ్య పెంచనున్నట్లు సమాచారం.ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రంలో హనుమంతు పాత్రలో తేజ సజ్జ ఆకట్టుకుంటున్నారు. సూపర్ హీరో కథను ఇతిహాసంతో ముడిపెట్టి.. నేటివిటీ మిస్ కాకుండా చూపించడంలో చిత్రబృందం విజయం సాధించింది. మరోవైపు ఈ చిత్రంపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్టులు పెడుతున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రిలీజైన దీనికి నార్త్‌లోనూ మంచి రెస్పాన్స్ వస్తోంది.

# కల్కి'... విడుదల అదే రోజున



ఇంటర్నెట్ డెస్క్ : జనవరి 13 (తరణం బ్యూరో) మే9. – ఈ తేదీకీ... ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్‌కీ ఎంతో అనుబంధం ఉంది. ఈ సంస్థ నిర్మించిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి', 'మహానటి', 'మహర్షి' చిత్రాలు మే 9నే విడుదలై ఘన విజయాన్ని అందుకున్నాయి.కల్కి 2898 ఎ.డి' చిత్రాన్ని కూడా అదే రోజునే విడుదల చేస్తున్నట్టు శుక్రవారం నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రభాస్ కథానాయకుడిగా... నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. దీపికా పదుకొణె కథానాయిక.అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషించారు. వైజయంతీ మూవీస్ సంస్థ యాభయ్యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలోనే ఈ చిత్రం ఆ సంస్థలో రూపుదిద్దుకోవడం విశేషం. వారణాసి, ముంబయి, దిల్లీ, చండీగఢ్, చెన్నై, మధురై, హైదరాబాద్ సహా దేశంలోని ప్రధానమైన పలు నగరాల్లో రైడర్స్ కవాతుద్వారా ఈ సినిమా విడుదల తేదీ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ "మా సంస్థ ప్రయాణం మరింత అర్థవంతంగా మారుతున్న సందర్భం ఇది.మే 9కి మా సంస్థలో ఎంతో ప్రాధాన్యం ఉంది. అదే రోజున 'కల్కి 2898 ఎ.డి' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుండడం ఆనందంగా ఉంది. గొప్ప నటులు, ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు కలిసి చేసిన చిత్రమిది" అన్నారు. పురాణాల స్ఫూర్తితో రూపొందిన సైన్స్ ఫిక్షన్ కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు నాగ్ అశ్విన్.

# కత్రినాతో సినిమా అనగానే షాక్ అయ్యా: విజయ్ సేతుపతి



ఇంటర్నెట్ డెస్క్: జనవరి 13 (తరణం బ్యూరో)ఈ సంక్రాంతికి 'మెరీ క్రిస్మస్'తో పలకరించారు కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి. జనవరి 12న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.తాజాగా మీడియాతో మాట్లాడిన విజయ్ ఈ సినిమాలో తనకు అవకాశం వచ్చినప్పుడు ఆశ్చర్యపోయినట్లు తెలిపారు.'దర్శకుడు ఈ చిత్రంలో హీరోయిన్ కత్రినా కైఫ్ అని చెప్పగానే నేను షాక్ అయ్యాను. మేమిద్దరం కలిసి నటించే సన్నివేశాలు ఉన్నాయా అని అడిగాను. ఆ తర్వాత ఈ సినిమా గురించి ఎవరికి చెప్పినా వాళ్లు కూడా ఆశ్చర్యపోయారు. శ్రీరామ్ రాఘవన్ దర్శకత్వంలో నటిస్తున్నానంటే.. ఓకే అన్నారు. కత్రినా హీరోయిన్ అని చెప్పగానే 'అది నాయికా ప్రాధాన్యమున్న సినిమానా..? నువ్వు అతిథి పాత్రలో చేస్తున్నావా?' అని అడిగారు. కత్రినా ఎంతపెద్ద నటి అనే విషయం అందరికీ తెలుసు. అందుకే ఈ చిత్రంలో నటించడానికి మొదట భయపడ్డా' అని చెప్పారు.'మెరీ క్రిస్మస్' విషయానికొస్తే.. క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందింది. ఒక సంఘటన ఇద్దరి జీవితాలను ఎలా ప్రభావితం చేసిందనేది కథాంశం. శ్రీరామ్ రాఘవన్ దర్శకుడు. ఇందులో ఆల్బర్ట్‌గా విజయ్ సేతుపతి, మరియాగా కత్రినా వారి నటనతో ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఈ చిత్రం గురించి కత్రినా భర్త విక్కీ కౌశల్ పోస్ట్ పెట్టారు. ఇందులో ఇద్దరి నటనా అద్భుతంగా ఉందని, పాత్రలకు ప్రాణం పోశారని ప్రశంసించారు.

# వేతనాలు పెంచమంటే అంగన్వాడీలను బెదిరిస్తారా

## -సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

## బి మనోహర్ మండిపాటు

## -33వ రోజు కొనసాగుతున్న అంగన్వాడి సమ్మె



కడప చిన్న చౌక్ జనవరి 13 (తరణం విలేకరి) అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయాలని చర్చలకు పిలిచి సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరింపులకు దిగడం ఏమిటని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ మడ్డిపడ్డారు ၊33వ రోజు కొనసాగుతున్న అంగన్వాడి సమ్మె ఈ సందర్భంగా బి. మనోహర్ మాట్లాడుతూ గత ముప్పై మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే ప్రభుత్వం ఐదు సార్లు చర్చలకు నాయకత్వాన్ని పిలిచి వేతనాలు పెంచం, మీరు డ్యూటీలో జాయిన్ కావాలని లేకపోతే ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి వస్తుందని సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరింపు ధోరణి సరికాదన్నారు . జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్షంలో చెప్పిన హామీలే అంగన్వాడీలో అమలు చేయమని అడుగుతున్నారు తప్ప వాళ్ళేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని సజ్జల ఈ విషయాలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. తక్షణమే జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల వేతనాల పెంపు నిర్ణయాన్ని ప్రకటించాలనే డిమాండ్ చేశారు క్రిస్మస్ నూతన సంవత్సరం సంక్రాంతి పండగలు సమయంలో కూడా అంగన్వాడీలు మొక్కవోని దీక్షతో పోరాడుతున్నారని సజ్జల బెదిరింపులకు అదిరేది లేదు బెదిరేది లేదని వేతనాల పెంపు జీవో ఇచ్చేవరకు పోరాటం జరుగుతుందని హెచ్చరించారు. అంగన్వాడీ పోరాటానికి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డిఎం ఓబులేసు సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి చంద్రారెడ్డి, పి వెంకటసుబ్బయ్య అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా,నగర ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీదేవి, సావిత్రి, అంజనీ దేవి నాయకురాలు దీప సావిత్రి మొదలగువారు పాల్గొన్నారు.

# రామకృష్ణం రాజు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వీరబల్లె ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి



అన్నమయ్యజనవరి 13 (తరణం బ్యూరో) అన్నమయ్యజిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి మండలం గుర్రపాగారిపల్లికి చెందిన రామకృష్ణమ రాజు మరణించిన విషయం తెలుసుకొని వారికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీపీ శ్రీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి గారు మరియు వైసీపీ కన్వీనర్ మహేష్ రాజు గారు మరియు కల్లూరు రామకృష్ణ రెడ్డి గారు మల్లు వీరానాగిరెడ్డి గారు, మణి రాజు గారు,పెంచలయ్య, కతర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# సలార్' సక్సెస్ పార్టీ.. వీడియోలు వైరల్



ఇంటర్నెట్‌డెస్క్: జనవరి 13 (తరణం బ్యూరో) 'సలార్' విజయాన్ని పురస్కరించుకొని చిత్రబృందం వేడుక చేసుకుంది. శుక్రవారం సాయంత్రం బెంగళూరులోని ఓ ప్రముఖ రెస్టారెంట్‌లో ఈ సినిమా విజయోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ప్రభాస్, శ్రుతిహాసన్, ఈశ్వరీరావు, జగపతిబాబు ఇతర చిత్రబృందం పాల్గొని సందడి చేశారు. 'హలో మేడమ్.. మమ్మీ.. బ్యూటిఫుల్ మమ్మీ' అంటూ ఈశ్వరీరావును ప్రభాస్ ఆత్మీయంగా పలకరించారు. ఈ పార్టీకి సంబంధించిన పలు వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.ఆదిపురుష్' తర్వాత ప్రభాస్ నుంచి వచ్చిన చిత్రమిది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించారు. యాక్షన్ ఫిల్మ్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రభాస్ దేవ పాత్ర పోషించగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ్ మన్నార్‌గా కనిపించారు. భారీ అంచనాల మధ్య డిసెంబర్ 22న ఈ చిత్రం విడుదలైంది. దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళు రాబట్టి విజయాన్ని అందుకుంది. చాలా రోజుల తర్వాత ప్రభాస్‌ను పవర్‌ఫుల్ రోల్‌లో చూడటం ఆనందంగా ఉందని అభిమానులు ప్రశంసలతో ముంచెత్తారు. కథ, కీలక పాత్రధారుల నటన, హీరో ఎలివేషన్స్ ప్లస్‌గా మారాయి. ఖాన్సార్ అందులోని పాత్రలను 'సలార్ సీజ్‌ఫైర్'తో పరిచయం చేసిన దర్శకుడు.. రాజమన్నార్ తర్వాత ఖాన్సార్ సామ్రాజ్య సింహాసనాన్ని ఎవరు అధిష్ఠించనున్నారనే ఆసక్తికర అంశంతో 'సలార్ శౌర్యాంగపర్వం'ను సిద్ధం చేయనున్నారు.

# జిన్నా సేవా సంస్థ సేవా కార్యక్రమాలను ఆదరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## జిన్నా సేవా సంస్థ అధ్యక్షుడుజిన్నా షరీఫ్



అన్నమయ్య జనవరి 13(తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లాలో జిన్నా సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిన్నా సేవా సంస్థ అధ్యక్షుడు జిన్నా షరీఫ్ పేర్కొన్నారు.శనివారం జిన్నా సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తుగా గరం టాకీస్ ఆధ్వర్యంలో చిత్రీకరించిన ఒక ప్రత్యేక పాటను జిన్నా షరీఫ్ చేతులు మీదుగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కు నిరు పేదలకు తన కు వస్తున్నా ఆదాయం లో కొంత భాగం ఖర్చు చేయాలన్న సంకల్పం తో సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిన్నా సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఇంత గొప్పగా గుర్తింపుని వస్తుందని ఊహించలేదన్నారు.నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలన్నారు. జిన్నా సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తుగా పాటను చిత్రీకరించి గరం టాకీస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓ కార్యక్రమం లో పర్వ్ శంకర్, లబ్ధిదారులు,స్థానికులు తదితరలు పాల్గొన్నారు.

# కే తక్కెళ్ళపాడు లో చంద్రన్న సంక్రాంతి సంబరాలు




ఒంగోలు , జనవరి 13 (తరణం బ్యూరో) సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం కే తక్కెళ్ళ పాడు గ్రామంలో అట్టహాసంగా చంద్రన్న సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ ముగ్గుల పోటీలలో యం పద్మావతి ప్రథమ బహుమతి , యం వేదశ్రీ ద్వితీయ బహుమతి, పి గాయత్రి తృతీయ బహుమతులుగా కన్సోలేషన్ బహుమతి సిహెచ్ చందన గెలుపొందారు. ఈ పోటీలో మొత్తం 25 మంది మహిళలు పాల్గొనడం జరిగినది. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారు రేపు చీమకుర్తిలో నిర్వహించు సంతనూతలపాడు నియోజకవర్గ మెగా ముగ్గుల పోటీలలో పాల్గొనెదరు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజానీకమంతా ఆసక్తికరంగా ముగ్గుల పోటీలను వీక్షించడం జరిగినది.

# సంక్రాంతి పండగ విశిష్టత




కడప జనవరి 13 (తరణం విలేకరి)సంక్రాంతి పండుగంటే ముందుగా గుర్తుకొచ్చేది హరిదాసులేధనుర్మాసం మొదలైన దగ్గర్నుంచే తెలుగు లోగిళ్లలో పండగవాతావరణం మొదలవుతుంది. ఇంటిముందు ముగ్గులు , హరిదాసులు , గంగిరెద్దులవాళ్లతో గ్రామాల్లో పండుగ వాతావరణం వస్తుంది. దేశ విదేశాల్లో ఉన్నవారు కూడా సంక్రాంతి పండుగకు స్వంత ఊరికి వస్తారు. సంక్రాంతి పండుగ గురించి చెప్పాలంటే పెద్దలనుంచి పిన్నల వరకు ఎన్నెన్నోవిశేషాలు ఉంటాయి. పట్టణాలనుంచి వచ్చే బంధువులకు పల్లెజనం స్వాగతం పలుకుతూ ఆనందోత్సాహాలతో మునిగిపోతారు. చిన్ననాడు స్వగ్రామంలో తిరిగిన తీపి గురుతులను నెమరువేసుకుంటూ అంతా పండుగను ఎంజాయ్ చేస్తారు. ఇళ్లు అలికి సున్నాలు వేసి సుందరంగా అలంకరిస్తారు. లేలేత సూర్యకిరణాల భూమిని తాకే వేళ , ఇంటి ముందు ఆడవారు ముగ్గులు పెట్టేవేళ , రామదాసు కీర్తనలు , హరినామ సంకీర్తన , శ్రీ కృష్ణ లీలామృతాన్ని గానం చేసుకుంటూ కాలికి గజ్జెకట్టి తంబుర మీటుతూ , తలపై అక్షయ పాత్రతో చేతిలో చిడతలతో హరిదాసులు చేసే సంకీర్తనలు సంక్రాంతి పండుగవేళ కనిపించే అతి గొప్ప సాంప్రదాయాల్లో ఒకటి గా చెప్పవచ్చు. హరిదాసులు శ్రీమహావిష్ణువుకు ప్రతిరూపాలుగా కూడా చెపుతారు. ఇంటి వారు ఇచ్చే ధన , ధాన్య , వస్తు , దానాలను తీసుకుని ఇంటింటికీ తిరుగుతూ హరిలో రంగ హరి..హరిలో రంగ హరి అంటూ ఇంటిముందు నర్తిస్తూ అందరినీ చల్లగా ఉండమని దీవిస్తూ గ్రామంలో తిరిగే హరిదాసులు నేటికి గ్రామాల్లో కనిపిస్తున్నారు. హరిదాసు తన తలపై ఉన్న అక్షయపాత్రను గ్రామసంచారం సమయంలో ఎక్కడా తీసి కింద పెట్టరు. కేవలం ఇంటికి వెళ్లాక అతని భార్యమాత్రమే అక్షయపాత్రను కిందకు దించుతుంది. ఏడాదిలో ఎప్పుడూ కనపడని హరిదాసులు సంక్రాంతి పండుగ సమయంలో ధనుర్మాసం నెలరోజులు మాత్రమే కనిపిస్తారు. గ్రామాల్లో హరిదాసులు సందడి సూర్యోదయం తోటే మొదలవుతుంది. ఇలా నెలరోజులుగా తిరిగి సంవత్సరానికి సరిపడ గ్రాసాన్ని హరిదాసులు సంపాదించుకుంటారు. వీరంతా బయట వూరినుంచే వస్తారు. ఏడాదిలో ప్రతి వూరికీ ఎవరెవరు వస్తారో వారు తప్ప ఇతరులు రారు. ముఖ్యంగా ఇలా వచ్చే వారిలో విష్ణు భక్తులైన సాతానులు , దాసరులు , రాజులు మొదలైన వారు ఇలా జీవిస్తూ వుంటారు.గ్రామ వీధుల్లో హరి దాసులు ఇలా హరి భజన చేయడం కోలాహలంగా వుంటుంది. హరి దాసుని అక్షయ పాత్రలో బియ్యం వేయటానికి బాలబాలికలు పోటీలు పడతారు. హరిదాసులు ప్రతి ఇంటి ముందూ కూర్చుని లేవటం చాల కష్టమైన పని , అయినా భక్తి భావంతో అదంతా మరిచిపోతారు.హరిదాసులతో పాటు , సంక్రాంతి పర్వ దినాలలో , గంగి రెద్దుల వారు , బుడబుక్కలవారు , పగటి వేషధారులు , గారడీ వాళ్ళు , ఎందరెందరో జానపద కళాకారులతో , కన్నుల పండువుగా సంక్రాంతి పర్వ దినాలు ముగుస్తాయి. పంటను ఇంటికి తెచ్చుకుని కళకళ లాడే రైతు కుంటుంబాలు సంక్రాంతి పర్వదినాలు ముగుస్తాయి. పంటను ఇంటికి తెచ్చుకుని కళకళ లాడే రైతు కుంటుంబాలు సంక్రాంతి సంతోషంలో అందరినీ ఆదరిస్తారు.

# బత్యాల భవన్ లో మాజీ మంత్రి స్వర్గీయ బ్రహ్మయ్య జయంతి వేడుకలు



రాజంపేట. జనవరి. 13 (తరణం ప్రతినిధి) శనివారం రాజంపేట అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య 68వ జయంతి వేడుకలను మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాలమేరకు రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు హాజరై బ్రహ్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన రాజంపేట నియోజకవర్గం చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు, బ్రహ్మయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైష్ణవ్ తేజ్ పుట్టిన రోజు వేడుకలు



రాజంపేట .జనవరి. 13 (తరణం ప్రతినిధి)సినీ హీరో వైష్ణవ తేజ్ పుట్టినరోజు సందర్భంగా రాజంపేట పట్టణంలోని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్న చిరంజీవి అభిమానులు. శనివారంరాజంపేట పట్టణంలో ఘనంగా వైష్ణవ్ తేజ్ పుట్టిన రోజు వేడుకను రాజంపేట చిరంజీవి యువత అధ్యక్షులు గుగ్గిళ్ళ నాగార్జున, రాజంపేట చిరంజీవి యువత ఉపాధ్యక్షులు చిట్టే గోపిక్రిష్ణల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్, కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు రంజిత్ కుమార్ ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా అతికారి దినేష్ కేక్ కట్చేసి అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైష్ణవ్ తేజ్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆయన అన్నారు. అనంతరం అభిమానులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట చిరంజీవి అభిమానులు, కార్యకర్తలు, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభమానులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరచండి

### టిడిపి నేత శ్రీనివాసరెడ్డి



కడప జనవరి 13 (తరణం విలేకరి) రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందని టీడీపీ పొలిట్ బ్యూర్యో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడవ నియోజకవర్గ ఇన్ఛార్జి మాధవిరెడ్డిలు పేర్కొన్నారు. కడవ నగరంలోని 4వ డివిజన్ సాయినగర్ కాలనీలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, బీసీ సంఘం అధ్యక్షులు కత్తి రవీంద్ర ఆధ్వర్యంలో 200 కుటుంబాలు ఈరోజు శ్రీనివాసరెడ్డి దంపతుల సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా వారిని పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు. అంతకు ముందు శ్రీనివాసరెడ్డి దంపతులను కాలనీ వాసులు గజమాలతో ఘనంగా స్వాగతం వలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచే విధంగా అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా యువత ఆకర్షితులై పార్టీలోకి వస్తుండటం శుభ పరిణామమని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. వైసీపీ ఆరాచక పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలలో ప్రధానమైన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు టీడీపీ అధినేత చంద్రబాబు పెద్ద పీట వేశారని అన్నారు. ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500లు అందిస్తారని చెప్పారు. నిరుద్యోగులకు ఉపాధి, నిరుద్యోగభృతి రూ.3 వేలు అందిస్తారని చెప్పారు. బడికి వెళ్లే పిల్లలకు ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మందికి సంవత్సరానికి రూ.15 వేలు అందిస్తారని చెప్పారు. అభివృద్ధి సంక్షేమం కోసం టీడీపీని గెలిపించి, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిటాల వెంకటరమణ శివకొండారెడ్డి, ఎంపీ సురేష్, క్రిష్ణారెడ్డి, దేవతి శంకరయ్య, వినోద్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామివారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం

### -ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి



చక్రాయిపేట జనవరి 13 (తరణం విలేకరి)చక్రాయపేట మండలంలోని శ్రీ వీరాంజనేయ స్వామివారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పులివెందుల వాస్తవ్యులు కీ.శే. మిట్టా నారాయణ శెట్టి ధర్మపత్ని కీ.శే. ఈశ్వరమ్మ వీరి కుమారుడు కీ.శే.మల్లికార్జున శెట్టి గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 1,01,116 రూపాయలు విరాళం అందజేశారు అని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి అన్నారు.వీరికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం అందించారు.

# సీ పీ ఐ (యం.ఎల్) రెడ్ స్టార్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

### సిపిఐ ఎం ఎల్

వరంగల్ జనవరి 13 (తరణం విలేకరి)దేశంలో 18 రాష్ట్రాలలో కార్మిక- కర్షక ,విద్యార్థి యువజన ,మహిళ ఆదివాసి ల కోసం నిరంతరం పనిచేస్తుందని సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ పార్టీ పోలీట్ బ్యూరోసభ్యుడు కామ్రేడ్ ఆర్ . మానసయ్య అన్నారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మొలు గూరి. సైదయ్య అధ్యక్షతన పార్టీ కేలండర్ ని ఆవిష్కరించడం జరిగింది.నేడు కేంద్రంలో అధికారాన్ని చలాయిస్తున్న బిజెపి పార్టీ అనేక రంగాలను నిర్వీర్యంహాచేసి కార్పొరేట్ లకు ఈ దేశ సంపదలను కట్టబెడుతున్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాషాయ కార్పోరేట్ లకు ఈ దేశ సంపదను కట్టబెడుతున్నటువంటి బిజెపి పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జక్కుల నరసింహ గోగర్ల తిరుపతి మండల కుమార స్వామి , ఆదివాసి భారత్ మహాసభ




(ఏబీ ఎం) నాయకురాలు పెందూర్. ప్రియాంక ,కార్మిక సంఘం ( టి యు సి ఐ) రాష్ట్ర కార్యదర్శి చిద్రబోయినహాూనరసింహులు. రాంచందర్ , రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల .రాజన్నహాూయకులు సతీష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.









OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.